క్లుప్తంగా

బడుగు, బలహీన వర్గాల పక్షపాతి సీఎం జగన్


పెంద్ర వీరన్న

నరసాపురం రూరల్: బడుగు, బలహీన వర్గాల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని, ఆయా వర్గాల అభ్యున్నతి ఆయనతోనే సాధ్యమని ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న అన్నారు. మంగళవారం ఆయన నరసాపురం పట్టణంలోని ఆయన కార్యలయంలో విలేకర్లతో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అన్ని సామాజిక వర్గాలకు అవకాశం కల్పించారన్నారు. 18 శాసన మండలి స్థానాల్లో బీసీలకు11, ఎస్సీలకు2 ఎస్టీలకు 1, మొత్తం కలిపి 14 మందికి అవకాశం కల్పించడం అనేది భారతదేశంలోనే చారిత్రాత్మకమైన నిర్ణయమని పెంద్ర వీరన్న పేర్కొన్నారు.

జగనన్న కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

యలమంచిలి: జగనన్న కాలనీల్లో మౌలికవసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని కాంభొట్లపాలెం సర్పంచ్ అని శెట్టి మల్లిక అన్నారు. కాంభొట్లపాలెం గ్రామంలోని జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన 63 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న, నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కాలనీలో రోడ్డు నిర్మాణానికి ఓటీఎస్ నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే రోడ్లు నిర్మిస్తామని ఆమె చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి యలమంచిలి మండల చైర్మన్, బూరుగుపల్లి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ బొంతు వెంకట కర్ణారెడ్డి, విద్యుత్ సహాయకులు కిరణ్, రత్తయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

పెనుమంత్ర: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నత్తారామేశ్వరం గ్రామంలోని రామేశ్వరస్వామి ఆలయానికి రూ. 9,15,770లు ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి యాళ్ల శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆలయ హుండీలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తెరచి, లెక్కించినట్లు ఆయన తెలిపారు. హుండీ ద్వారా రూ. 5,06,448లు, దర్శనం, అభిషేకం టిక్కెట్లు, అన్నదానం విరాళాలు కలిపి రూ. 4,09,322లు లభించినట్లు ఆయన తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో కొఠాలపర్రు గ్రూపు దేవాలయాల ఈవో కె జానకిరామరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్, పెనుగొండ ఏఎంసీ డైరెక్టర్ కర్రి రామారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు కర్రి చంద్రారెడ్డి, మల్లిడి కిరణ్‌కుమారరెడ్డి, కర్రి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అమృత్ సరోవర్‌లో చెరువుల అభివృద్ధి


చెరువు పనులను పరిశీలిస్తున్న అధికారులు

మొగల్తూరు: అమృత్ సరోవర్ పథకంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న చెరువులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎంపీడీఓ ఆర్‌సి ఆనంద్ కుమార్ తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా అమృత్ సరోవర్ పథకంలో రూ.2,78,208తో చేపట్టిన స్థానిక బోదిచెరువు అభివృద్ధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ సరోవర్ పథకంలో చెరువులోని మట్టి పూడిక తీయడం, గట్లను అభివృద్ధి చేసి మొక్కలు నాటడంతో పాటు స్థానికులు వినియోగించుకునేలా వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెరువుల అభివృద్ధితో పాటు నీటి నాణ్యతా పరీక్షలు కూడా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ నవీన్ కిరణ్, ఈసీ ఆనంద ఏపీఎం శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఇళ్ల నిర్మాణాలు


జగనన్న కాలనీలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లు

నరసాపురం రూరల్: జగనన్న ఆశయంతో నరసాపురం రెవెన్యూ డివిజన్‌లో సుమారు 44 వేల మంది సొంతింటికల నెరవేర్చుకునే దిశలో ఉన్నారు. పట్టణ లే అవుట్‌లతో పాటు గ్రామాల్లోని లే అవుట్లలో కూడా ఇళ్ల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. సుమారు పదివేల ఇళ్లకు పైగా నిర్మాణాలు పూర్తవడంతోపాటు 32 వేలకు పైగా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను చేపట్టిన పాదయాత్రలో సొంత ఇళ్లు లేని నిరుపేదల కష్టాలను చూసి వారికి సొంతింటి కల నెరవేరుస్తానని మాట ఇచ్చారు. దానికి అనుగుణంగా అధికారంలోకి వచ్చిన తరువాత నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో సొంతగూడు కల్పించేందుకు గ్రామగ్రామాన జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారు. గ్రామాల వారిగా లబ్ధిదారులను గుర్తించి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టుకోవడానికి సహకారం అందించింది. దీంతో లబ్ధిదారులంతా ఇళ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చి శంకుస్థాపనలు చేసి చురుగ్గా నిర్మాణాలు చేపట్టడంతో ఆయా జగనన్న కాలనీలలో సందడి వాతావరణం నెకొంది.

నరసాపురం డివిజన్ పరిధిలో

నరసాపురం రెవిన్యూ డివిజన్ పరిధిలోని నరసాపురం, తణుకు, పాలకొల్లు పట్టణాలతో పాటు ఆచంట, పోడూరు, పెనుమంత్ర, పాలకొల్లు, తణుకు, ఇరగవరం, నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల్లో మొదటి విడతగా మొత్తం 43,986 ఇళ్ల నిర్మాణాలకు అనుమతి లభించింది. అయితే వీటిలో ఇప్పటికే 10,367 నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహ ప్రవేశాలు జరగ్గా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. కాగా మొత్తం ఇళ్లల్లో ఇంకా నిర్మాణ పనులు ప్రారంభించని 1,577 ఇళ్లను కూడా త్వరిత గతిన శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించేలా ప్రోత్సహిస్తున్నారు. జగనన్న కాలనీల్లో మాళి సదుపాయాలైన రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించడంతోపాటు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న రూ.1.80 లక్షల ఆర్థిక సహాయానికి తోడు డ్వాక్రా రుణాలు కూడా అందిస్తుండటంతో పక్కా ఇళ్ల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. అంతే కాకుండా తక్కువ ధరకే సిమెంట్, ఇసుక, ఐరన్‌లను ప్రభుత్వమే పంపిణీ చేయడంతో ఇళ్ల నిర్మాణాలు చురుగ్గా పూర్తవుతున్నాయి.

చురుగ్గా ఇంటి నిర్మాణాలు



నరసాపురం రెవిన్యూ డివిజన్ పరిధిలో ఇంటి నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు చేపట్టాం. ఇప్పటికే 10 వేలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తికావడంతో మిగిలిన లబ్ధిదారులు కూడా ఇళ్లనిర్మాణ పనులు పూర్తిచేసే పనుల్లో ఉన్నారు. కేవలం 1,577 ఇళ్లు మాత్రమే పనులు ప్రారంభించాల్సి ఉంది. వాటి నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నాం.

– సిద్ధాంతి, హౌసింగ్ డీఈ, నరసాపురం

సొంతింటి కల నెరవేరింది



జగనన్న ఆశయంతో మా సొంతింటి కల నెరవేర్చుకున్నాం. గ్రామంలో సొంతిల్లు కట్టుకోవాలని ఎంతోకాలంగా పరితపించినప్పటికీ ఆ కోరిక నెరవేరలేదు. అయితే జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి మమ్మల్ని ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహించడంతో మా కలనెరవేరింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– మోపిదేవి లక్ష్మణస్వామి, కొప్పర్రు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ ఛీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందడంలేదనే మాట ఎక్కడా రాకూడదని ప్రభుత్వ ఛీ ఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదేశించారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ముదునూరి పట్టణంలోని 1 నుంచి 15 వరకూ ఉన్న వార్డు సచివాలయాలకు సంబంధించిన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు కౌన్సిలర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ప్రతీ వలంటీర్‌కు ఇద్దరు గృహసారథులను కేటాయించామని చెప్పారు. ప్రతీ సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ పద్ధతి అమల్లోకి తెచ్చామని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, కనీస వేతనాల సలహామండలి చైర్‌పర్సన్ బర్రి లీల తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

పెనుమంత్ర: మహాశివరాత్రి ముగింపు ఉత్సవాలు సందర్భంగా మల్లిపూడి గ్రామంలోని వేంచేసియున్న శ్రీఅగస్త్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామివారికి అభిషేకాలు, అన్నసమారాధన కార్యక్రమాలు జరిపారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు, పూర్ణాహుతి కార్యక్రమం, త్రిశూలస్నానం, ధ్వజారోహణం నిర్వహించిన అనంతరం శ్రీపుష్ప యాగోత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం దేవస్థానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థుల విరాళాలతో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన గుడిమెట్ల శ్రీనివాసగోపాలరెడ్డి, లక్ష్మీమణికుమారి దంపతులు, ఆధ్వర్యంలో కల్యాణోత్సవాలు నిర్వహించగా, గుడిమెట్ల ఉదయభాస్కరరెడ్డి, సమర్పించిన రథంపై రథోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు.

మాట నిలుపుకునే నాయకుడు సీఎం జగన్


రామన్నపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వంలో సంక్షేమాన్ని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఇచ్చిన మాటకు కట్టుబడి, మడమ తిప్పకకుండా మాటను నిలుపుకునే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళ వారం పెనుగొండ మండలంలో సిద్ధాంతం, రామన్నపాలెంల్లో జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వంలో పాల్గొని లబ్ధిదారులకు అందిన సంక్షేమాన్ని వివరించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సీఎం జగన్ పేదలకు అండగా నిలుస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. ఎపుడూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 10 శాతం కూడా అమలు చేయని చంద్రబాబు, నేడు నవరత్నాలకన్నా అధికంగా సంక్షేమాన్ని అమలు చేస్తానని మభ్యపెడుతున్నారన్నారు. పేద ప్రజల ఆశీర్వచనాలే సీఎం జగన్‌కు అండగా నిలుస్తాయన్నారు. ప్రజలందరూ మరోసారి సీఎం జగన్‌కు అండగా నిలిచి, మరింత సంక్షేమాన్ని అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన, వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, సర్పంచ్‌లు యర్రంశెట్టి బుజ్జి, నల్లూరి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు చిన్నం ఏడుకొండలు, మండల కన్వీనర్లు నల్లిమిల్లి వేణు ప్రతాపరెడ్డి(బాబీ), బాలం సత్తిరాజు, గ్రామ అధ్యక్షులు సయ్యపరెడ్డి శ్రీనివాసరావు, జుత్తిగ దామోదర్, పార్టీ నాయకులు గుత్తి నాగరాజు, మొకమట్ల రామకృష్ణ, పడాల ప్రేమ్‌కుమార్, గంగిరెడ్డి శేఖర్, పెనుమాక గణపతి పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం


మాతృభాషా దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: మానవ మనుగడ మాతృభాషల సక్రమ వినోయగంలోనే ఉందని కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. మంగళవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ మాతృభాషను అనురక్తితో చదివితే జీవనయానంలోని ఒడిదుడుకులన్నీ సానుకూలంగా పరిష్కారం అవుతాయన్నారు. తెలుగు విభాగాధిపతి బి.సుబ్బలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసు, అధ్యాపకులు రామకృష్ణ, కె. శిరీష పాల్గొన్నారు. అలాగే స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు భాషా విభాగం, జన విజ్ఞాన వేదిక పాలకొల్లు వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మానిశెట్టి శ్రీనివాస్, సీపీడీసీ మెంబర్ జనార్దన గుప్త, విజ్ఞాన వేదిక సభ్యులు గోఖలే, యర్రా అజయ్‌కుమార్, వలవల శ్రీరామమూర్తి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: మాతృభాష ఔన్నిత్యాన్ని గుర్తించాలని బీజీబీఎస్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సీ.నీరజ సూచించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు హెడ్ చంద్రకళ, మధుషాలిని, పి.ఝాన్సీ లక్ష్మి, పి.ప్రసన్న పాల్గొన్నారు.

గుమ్మలూరులో..

పోడూరు: విద్యార్థులు పరిపూర్ణమైన విషయ పరిజ్ఞానాన్ని పొందడం మాతృభాషతోనే సాధ్యమని గుమ్మలూరు మెయిన్ పాఠశాల హెచ్ఎం కొల్లాబత్తుల సూర్యకుమార్ అన్నారు. గుమ్మలూరు మెయిన్ పాఠశాలలో మంగళవారం ఆయన ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం లవ్ పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పద్య పోటాలను నిర్వహించి ఫౌండేషన్ చైర్మన్ ఉన్నమట్ల ప్రేమ్‌కుమార్, ఎంపీటీసీ పోతాబత్తుల లక్ష్మీదుర్గ, హెచ్ఎం సూర్యకుమార్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ చింతా పద్మ, ఉపాధ్యాయురాలు శాంతాగ్రేస్ పాల్గొన్నారు.

కవురు శ్రీనివాస్‌కి అభినందనలు


జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్‌కి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేస్తున్న నాయకులు

పాలకొల్లు అర్బన్: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా జెడ్పీచైర్మన్, పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్‌ని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయను అభిమానులుఅభినందనలతో ముంచెత్తారు. మంగళవారం మధ్యాహ్నం తాడేపల్లి నుంచి పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయానికి చేరుకున్న శ్రీనివాస్‌ను జిల్లా నలుమూలల నుంచి అలాగే పోడూరు, యలమంచిలి, పాలకొల్లు పట్టణ, మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి శ్రీనివాస్‌కి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

రంగనాథరాజును కలిసిన కవురు శ్రీనివాస్...

పెనుగొండ: ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజును మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట పోడూరు మండల పార్టీ కన్వీనర్ కలిదిండి గణపతిరాజు ఉన్నారు.

పెనుగొండలో వైద్య శిబిరం

పెనుగొండ: వైద్య శిబిరాలు విరివిగా నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ వైద్య సేవలను గ్రామీణుల ముంగిటకు తీసుకువస్తుందని లయన్స్ క్లబ్ జోన్ చైర్‌పర్సన్ వంక రాజకుమారి అన్నారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు, మణిపాల్ ఆసుపత్రిల సహకారంతో పెనుగొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పెనుగొండలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 150 మంది పరీక్షలు నిర్వహించి, 30 మందికి మందులు పంపిణీ చేశారు. రీజనల్ చైర్మన్ కారుమూరి రామలింగేశ్వరరావు, కొమ్ముల రామకృష్ణ, గాజుల సూర్యారావు, ఎం.నాగబాబు, గాజుల బులిపుల్లారావు, విజయకుమార్ పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న శెట్టిబలిజ సంఘ నాయకులు

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ తరపున ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరికి ఎమ్మెల్సీలుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు శెట్టిబలిజ సంఘ నాయకులు పేర్కొన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని పోడూరు, పాలకొల్లు పట్టణం, పాలకొల్లు మండలం, యలమంచిలి మండలాలకు చెందిన శెట్టిబలిజ నాయకులు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్, జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లాకి చెందిన కుడుపూడి సూర్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నియమించినందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాలకొల్లు మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, శెట్టిబలిజ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు కుక్కల శ్రీనివాస్, కాజ పడమర సర్పంచ్ గుబ్బల వేణుగోపాలస్వామి (వేణు), శీలం సూరిబాబు, కవురు భాస్కరరావు, గూడూరి నరసింహరావు, కుక్కల బాలచంద్రన్, వీరవల్లి దుర్గారావు, వీరవల్లి నరసింహస్వామి, శీలం వీరబాబు, దొమ్మేటి శ్రీనివాస్, కోళ్ల వెంకటేశ్వరరావు, కవురు సత్యనారాయణ, పెచ్చెట్టి రాంబాబు, కేతా వెంకటేశ్వరరావు, కవురు సత్యనారాయణ (గాంధీ), చింతపల్లి వాసు, పితాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఎమ్మెల్సీ కేటాయింపుపై హర్షం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మత్స్యకార నేతలు

నరసాపురం: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఐదుగురు మత్స్యకారులను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రకటించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తమ వర్గానికి అరుదైన గౌరవం ఇచ్చారని వైఎస్సార్ సీపీ మత్స్యకార నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌కు మత్స్యకారులు రుణపడి ఉంటారని అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, రాష్ట్ర కనీసవేతనాల సలహా మండలి చైర్‌పర్సన్ బర్రి లీల, మత్స్యకార సొసైటీల సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు తదితరులు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలు అంటే బ్యాక్‌బోన్స్ అని చెప్తూ వస్తున్నారని అన్నారు. అలాగే అధికారంలోకి వచ్చిన తరువాత బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా సోమవారం ప్రకటించిన 18 ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థుల్లో 14 మంది బీసీల పేర్లు ప్రకటించడం ఒక చరిత్ర అన్నారు. ఇక 14 మందిలో ఐదుగురు మత్స్యకారులు ఉండటం మరో చరిత్ర అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం మత్స్యకారులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేసిందిని గుర్తు చేశారు. మండలిలో మత్స్యకారులకు ఇంత పెద్ద స్థాయిలో స్థానం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మత్స్యకారులు గుండెల్లో పెట్టుకుంటారని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, మొగల్తూరు జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, వైఎస్సార్ సీపీ మొగల్తూరు మండల అధ్యక్షుడు కర్రి ఏసుబాబు, మత్స్యకార నేతలు మల్లాడి బుజ్జి, రేవు రాంబాబు, అంజిరాజు తదితరులు పాల్గొన్నారు.